ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 09, జూన్ 2026 | 16 పేజీలు




# న్యాయబద్ధమైన.. ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పాలేరు నియోజక వర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతంగా ప్రజా దర్బార్ నిర్వహణ**

**రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో

2వ పేజీలో...

## ప్రభుత్వ టీచర్ చేతిలో కోట్ల రూపాయల

# సర్కారు భూమి

**రూ.14 కోట్ల విలువైన 14 ఎకరాలు కబ్జా**

**ఆరేళ్లుగా దర్జాగా అనుభవిస్తున్న ప్రభుత్వ భూమి**

**నిద్రావస్థలో రెవెన్యూ, ఐబి శాఖలు**



2వ పేజీలో...

**సత్తుపల్లి జూన్ 8 ప్రభాతవార్త**

సామాన్యుడు ఖాళీ స్థలంలో స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు వేసుకున్న, పీకిందాక వెంటపడే అధికారులు, ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## బ్రిడ్జిని ఢీకొని ప్రైవేట్ ట్రావెల్..

# బస్ బోల్తా

16వ పేజీలో...

**ముందు వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్న సమయంలో ప్రమాదం**

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**12 మందికి తీవ్ర గాయాలు**

**మరో ముగ్గురికి స్వల్ప గాయాలు**

**క్షతగాత్రులకు సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స**

**పెనుబల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు**



**సత్తుపల్లి జూన్ 8 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెం నుంచి హైదరాబాద్ వెళుతున్న కె.వి.ఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఖమ్మం జిల్లా సత్తుపల్లి సమీప కొత్తలంక పల్లి రైల్వే బ్రిడ్జి సమీపానికి చేరగానే ముందుగా వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయే










# ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం



**మొదటి పేజీ తరువాయి..**

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, సుమారు 3,500 దరఖాస్తులకు పైగా వచ్చాయని తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ టీచర్ చేతిలో కోట్ల రూపాయల సర్కారు భూమి



**మొదటి పేజీ తరువాయి..**



కోట్లాది రూపాయలు విలువైన ఏకంగా ఎకరం కాదు, రెండు కాదు, దాదాపు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని దాదాపు ఆరు సంవత్సరాలుగా దర్జాగా అనుభవిస్తూ ఉంటే సంబంధిత అధికారులు పట్టించుకోకుండా కళ్ళు మూసుకొని నిద్రావస్థలో ఉండటాన్ని ఆ శాఖలు తీరుపై ప్రజలు, ప్రజాసంఘాలు నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సత్తుపల్లి టు కాకర్లపల్లి వెళ్లేప్రధాన రహదారి పక్కన అపార్ట్మెంట్లో, ఎన్టీఆర్, కాలువ మధ్యలో సర్వేనెంబర్ 13 లో 14.02 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని దర్జాగా పంటలు పండించుకుని అనుభవిస్తున్నారు.

**రెవెన్యూ వారు బోర్డు పెట్టిన పీకేశారు....**

సత్తుపల్లి , కాకర్లపల్లి ప్రధాన రహదారి పక్కనే కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని ఎన్టీఆర్ కెనాల్ ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్ టి ఎల్) కింద గుర్తించి రెవెన్యూ శాఖ ఆనాడు అతిక్రమించిన వారు శిక్ష అర్హులు అని బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి బోర్డును సైతం బాధ్యత గల ప్రభుత్వ ఉపాధ్యాయుడ యుండి బోర్డును పీకేసి ఏమీ తెలియనట్లు 14 ఎకరాల విస్తీర్ణ భూమిని ప్రతి ఏట రెండు వరి పంటలు వేసుకొని సొమ్ము చేసుకుంటున్నాడు. 14 ఎకరాల విస్తీర్ణంలో ఎన్టీఆర్ కెనాల్ ముంపు ప్రదేశం గా గుర్తించి ఇందులో తొమ్మిది ఎకరాలు భూమికి ఆనాడు నష్టపరిహారం చెల్లించారు. ప్రభుత్వ ఉద్యోగి తెలివిగా తన అనుకూలమైన వ్యక్తులకి ఆరెకరం ,ముప్పావు ఎకరం, ఎకరం, చొప్పున 17 మందికి కట్టబెట్టినట్టు ఆనాడు రికార్డులలో చూపించి సాగు చేసుకుంటున్నాడు. ఇట్టి భూమిపై కొందరు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు చేయటంతో నాటి తాసిల్దార్ కాంతారావు ప్రొసీడింగ్ నెంబర్ బి/760/2012 తేదీ 1392019 నాడు ఎవరైతే 17 మంది పేర్లు రికార్డులో రాయించా రో అట్టి వారిని రికార్డు నుంచి తొలగించి ఇట్టి ప్రదేశంలో బోర్డును ఏర్పాటు చేసి హద్దులు నిర్ణయించారు. ఈ భూమివేశ్య కాంతల చెరువుకు చెందినది అతిక్ర మించిన వారు శిక్షార్హులు అని హెచ్చరికలతో బోర్డు ఏర్పాటు చేసినారు. ఇట్టి 14 ఎకరాల రెండు కుంటలు భూమి సరి హద్దులను ఏర్పాటు చేసి ఎవేక్షన్ సమాచారాన్ని సత్తుపల్లి తాసిల్దార్ తన శాఖలోని ఇతర శాఖల అధికారులకు కాపీలు పంపారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, ఆర్ ఐ ,వీఆర్వో, లకు ఈ ప్రతులను ఇచ్చినట్లు ఏవేక్షన్ ఆర్డర్లో పేర్కొన్నారు. దీన్నిబట్టి చూస్తే అప్పటినుంచి ఈ ఎవేక్షన్ ల్యాండ్ కి రెవిన్యూ వారే కస్టోడియన్గా అనేది చెప్పక తప్పదు. వందలాదిమంది పేద ప్రజలు స్థలాలు, ఇళ్ల కోసం దరఖాస్తులు చేసి ఎదురు చూస్తు న్నారు. ప్రభుత్వ భూమి లేక పేదవారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు, ఇవ్వటానికి ప్రజా ప్రతినిధులు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూమినిఇలాంటి కబ్జాదారున చెర నుంచి విడదీసినట్లయితే వంద లాదిమంది పేద కుటుంబాల వారికి, అలాగే ప్రభుత్వానికి సంబం ధించిన భవనాలు నిర్మించడానికి ఎంతో ఉపయో గపడుతుందని ప్రజలు, ప్రజా సంఘాలు వారు పేర్కొంటున్నారు. వేశ్య కాంతల చెరువుకు సంబంధించి మరిన్ని వివరాలు రేపటి సంచికలో..

**ఐబి డి ఈ వివరణ...**

ఎన్టీఆర్ కెనాలకి సంబంధించి ఫుల్ ట్యాంకు లెవెల్ (ఎఫ్ టి ఎల్) గా గుర్తించి న14 ఎకరాల రెండు కుంటల భూమి ప్రభుత్వ ఉద్యోగి చేతిలో కబ్జా గురైందని నీటిపారుదల శాఖ డి ఈఈ సతీష్ దృష్టికి సోమవారం ప్రభాతవార్త తీసుకెళ్లగా ఇట్టి విషయం పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.



# బ్రిడ్జిని ఢీకొని ప్రైవేట్ ట్రావెల్ బస్ బోల్తా

**మొదటి పేజీ తరువాయి..**





రైల్వే బ్రిడ్జిని ఢీ కొట్టి బోల్తా కొట్టిన సంఘటన ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో జరిగింది. బస్సులో దాదాపు 36 మంది ప్రయాణికులు ఉండగా ఈ ప్రమాదంలో 12 మందికి గాయాలవుగా అందులో నలుగురికి కాళ్ల చేతులు వీరికి తీవ్ర గాయాలు అవటంతో సత్తుపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఎనిమిది మంది స్వల్ప గాయాలు అవటంతో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసి అనంతరం పంపించారు. వీరంతా ఆదివారం రాత్రి ఏంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన కె.వి.ఆర్ ట్రావెల్ బస్సులోని ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెం, చింతలపూడి, ముసునూరు, తదితర గ్రామాల నుంచి హైదరాబాద్ వెళ్లడానికి బస్సులో ఎక్కారు. బస్సు బయలుదేరిన అర్ధగంటలోనే సత్తుపల్లి సమీప కొత్తలంక పల్లి రైల్వే బ్రిడ్జికి రాగానే రైల్వే బ్రిడ్జిని ఢీకొని బోల్తా కొట్టడంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జయింది. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమవగా, ముందు చక్రాలు కూడా ఊడిపోయాయి. సమాచారం అందుకున్న వి.ఎం. బంజర్ పోలీసులు!! ఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో బస్సులోఉన్న ప్రయాణికులను బయటికి తీసి సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌ల ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 36 మంది ప్రయాణికులు ఉండగా, మిగతా వారు సురక్షితంగా బయటపడటం ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే బస్సు డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంతో ముందు వెళ్తున్నా వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ బస్సు నడపడం వల్లే బస్సు అదుపు తప్పి ప్రమాదం జరిగిందని బస్సులోని ప్రయాణికులు తెలిపారు..

**గాయాలైన ప్రయాణికులు...**

ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తూ కొత్త లంకపల్లి సమీపం రైల్వే బ్రిడ్జి ఢీకొన్న ప్రైవేట్ బస్సులో గాయాలైన వారు పేర్లు, శ్రావణ శశి, మల్లిక, బాలాజీ, గణేష్, రామకృష్ణ, శిరీష, ప్రణీత, నరసింహ, స్వప్న, సీతరత్నం, సుస్మిత, తదితరులు చింతలపూడి ధర్మాజీగూడెం ముసునూరు తదితర గ్రామాల నుంచి బస్సులో హైదరాబాద్ బయలుదేరిన ప్రయాణికులు. బస్సు ప్రమాదం పై సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగం, వి ఎం బంజర్ ఎస్సై వెంకటేష్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదం పంపిణీ

**- బూర్గంపహాడ్‌లో ఉబ్బసం రోగులకు పంపిణీ**

**- మహమ్మద్ హుస్సేన్ అలీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**



**బూర్గంపహాడ్, జూన్ 8,ప్రభాతవార్త:**

మృగశిర కార్తె సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉబ్బసం, ఆయాసం రోగులకు చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని మహమ్మద్ హుస్సేన్ అలీఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మృగశిర కార్తె రోజున చేప ప్రసాదం తీసుకుంటే ఉబ్బసం, ఆయాసం, దగ్గు లాంటి శ్వాసకో వ్యాధులు నయమవుతాయని శతాబ్దాలుగా ప్రజల విశ్వాసం. ఉదయం 5 గంటల నుంచే జిల్లా చుట్టుపక్కల గ్రామాలు పోలవరం ముంపు గ్రామాల నుంచి వందలాది మంది ఉబ్బసం రోగులు క్యూలో బారులు తీరారు. మహమ్మద్ హుస్సేన్ అలీ బృందంతో కలిసి పసుపు, మూలికలతో తయారుచేసిన ఔషధాన్ని చేపపిల్ల నోటిలో ఉంచి రోగులకు తినిపించారు. పరిమిత రుసుము తీసుకుని పేదలు, పెద్దలు అందరికీ చేప ప్రసాదం అందజేశారు. హుస్సేన్ అలీ మాట్లాడుతూ "మా తాతముత్తాతల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. మృగశిర కార్తె రోజు ఈ ప్రసాదం తింటే ఏడాదిపాటు ఉబ్బసం నుంచి ఉపశమనం లభిస్తుందని నమ్మకం. అందరికీ పంపిణీ చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు కూడా పాల్గొని రోగులకు సూచనలు చేశారు. సుమారు 1000 మందికి పైగా చేప ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆకతాయిలకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్

**- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా: అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: ఎస్ఐ హెచ్చరిక**



**బూర్గంపహాడ్, జూన్ 8, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఆకతాయిలకు, అసాంఘిక శక్తులకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్ ఇచ్చారు. మండల పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బస్టాండ్, పాఠశాలలు, కాలేజీల వద్ద అమ్మాయిలను వేధించడం, బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్, గ్రామాల్లో గొడవలకు దిగడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

**- అసాంఘిక కార్యకలాపాలపై నిఘా:**

గంజాయి, గుడుంబా, పేకాట శిబిరాలు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ గోవుల రవాణా, మద్యం బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టామని, సమాచారం అందిన వెంటనే దాడులు చేస్తాం అని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. చట్టం ముందు అందరూ సమానమే" అని స్పష్టం చేశారు. సారపాక, లక్ష్మీపురం లో వలస కూలీల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని తెలిపారు. గత వారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరిచారు. అందులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. బహిరంగంగా మద్యం సేవిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేశారు. మీ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయండి లేదా స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని ఎస్ఐ కోరారు. డీఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన డీజీపీ సూచనలను పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జియో ట్యాగ్‌తో ఉన్న ప్రత్యేకం..

**చర్ల, జూన్ 8,( ప్రభాతవార్త ):**





చర్ల మండలంలోని తిప్పాపురంలో రాబందు ప్రత్యక్షం అయ్యింది. తిప్పాపురం గ్రామంలోని యువకులకు ఎప్పుడూ చూడని పక్షి కనపడటంతో గ్రామ పెద్దలకు తెలపడంతో అది రాబందుగా గుర్తించి అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రేంజర్ అదేశాలతో ఎఫ్ఎస్ ఓ రాజేష్ సారద్యంలో అటవిశాఖ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. జియో ట్యాంగ్ ఉన్న రాబంద్ నీరసంగా ఉండటంతో దానిని స్వాధీనం వేసుకొని అటవిశాఖ కార్యాలయానికి తీసుకువచ్చి ఆహారం అందించి పర్యవేక్షణలో ఉంచారు. ఎక్కడ నుంచి వచ్చింది ఎలా వచ్చింది అన్న విషయం అటవిశాఖ అధికారులు ఆరాతీస్తున్నారు.

# గిరిధర్బార్ లో జీవనోపాధి కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్**



**భద్రాచలం ప్రభాతవార్త :** గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని, దరఖాస్తులు చేసే అర్జీ దారులు వారికి సంబంధించిన పూర్తి డాటా జిరాక్స్ ప్రతులు దరఖాస్తుతో జత చేసి సమర్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమ వారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున సంబంధిత యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరి జల వికాసము పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, గురుకులాలలో ఇంటర్మీడియట్ మరియు ఐదవ తరగతి వరకు సీట్లు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక, మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, డి టి ఎల్ టి ఆర్ మనిధర్, జెడిఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ ఇ వో లింగ నాయక్, గురుకులం ఏవో నాగేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్ ఇతర శాఖల సిబ్బంది సాయి చందు, కార్తీక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# గిరిమార్టులో విద్యాసామాగ్రి సౌకర్యం

**- ఐటిడిఏ పివో బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ లో అన్ని పాఠశాలలకు సంబంధించిన అన్ని రకాల నోట్ బుక్స్ సరసమైన ధరలకు భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉన్నాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నోట్ బుక్స్ తో పాటు జామెంట్రీ బాక్సులు ఇతర పాఠశాలలకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు లభించునని పిల్లల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి భద్రగిరి మార్ట్ లో తక్కువ ధరలకు లభించే పాఠశాలలకు సంబంధించిన నోట్ బుక్స్ ఇతర మెటీరియల్స్ కొనుగోలు చేసి భద్రగిరి మార్ట్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

# గిరిజన యువతకు ఉపాధి శిక్షణ

**- దరఖాస్తులకు జూన్ 12 ఆఖరు తేదీ**

**- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజు**

**భద్రాచలం, ప్రభాతవార్త:**



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన యువతి యువకులకు సెక్టార్ స్కిల్ కౌన్సిలింగ్ ద్వారా 25 రకాల కోర్సులలో వృత్తి నైపుణ్యాలలో శిక్షణ అందించి వారికి వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీ ఇతర సిబ్బందితో వారి పరిధిలో ఉన్న గ్రామాలలో నిరుద్యోగులను గుర్తించి జూన్12 వరకు సంబంధిత నిరుద్యోగ గిరిజన యువతి యువకుల వివరాలు పంపించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత ఎంపీడీవోలకు సూచించారు. సోమవారం తన చాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలతో ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు ఆరు సెక్టార్లలో 2,500 మందికి 25 రకాల కోర్సులలో 90 రోజులపాటు శిక్షణ అందించి, వారు నేర్చుకున్న కోర్సును బట్టి, ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ముద్ర లోన్స్ ఇప్పించి వారికి జీవనోపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కోర్సులు భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం మండలాలలో అందిస్తున్నామని, సంబంధిత ఎంపీడీవోలు మీ పంచాయతీ సెక్రెటరీ పరిధిలోని గ్రామాలలో ప్రతి పంచాయతీ సెక్రెటరీ పదిమంది చొప్పున నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి, జూన్ 12 వరకు జాబితా పంపించేలా చర్యలు తీసుకోవాలని, జూన్ 15 నుండి, శిక్షణలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సంబంధిత సెక్రటరీలు నిరుద్యోగుల వివరాలు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా వారి పేరు, మొబైల్ నెంబరు, వారు ఎంచుకున్న కోర్సును తప్పనిసరిగా జాబితాలో పొందుపరచాలని అన్నారు. సంబంధిత ఎంపీడీవోలు మీ మండలంలోని గ్రామపంచాయతీలలో సర్పంచులు మరియు ఇతర యూత్ సభ్యులను సంప్రదించి గ్రామాలలో దండోరా వేయించి, గిరిజన యువతి యువకులను తప్పనిసరిగా శిక్షణలు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక బాధ్యత తీసుకొని యువతీ యువకులను గుర్తించాలని, ఏమైనా సందేహాలు మరియు ఇతర వివరాలకు ఖమ్మంలోని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మరియు ఐటీడీఏ కార్యాలయంలోని జేడీఎంను ఫోన్ ద్వారా సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : కార్పొరేటర్ శ్రీలక్ష్మి

- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**కొత్తగూడెం టౌన్, జూన్ 8 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మీ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ భాగంగా సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తి గొల్లగూడెంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మీ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ 99 రోజుల ప్రణాళికలో వార్డుల అభివృద్ధికి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. వర్షాకాల సన్నద్ధతకు వార్డు ప్రజలందరూ సహకరించాలని కోరారు. భూగర్భ జలాల సంరక్షణకు ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరుగా భద్రపరిచి ఉదయాన్నే స్కావెంజర్స్ కు అప్పగించాలి అన్నారు. పరిసరాల్లో పరిశుభ్రంగా లేకపోతే అనారోగ్యాలు బాధపడి ప్రమాదం ఉందని హెచ్చరించారు. గృహ, వ్యాపార సముదాయం నుండి వెలువడే ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించడం, చెత్తను వాహనాల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించడం చేయాలి అన్నారు. స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ఎస్ఐఆర్)కు వార్డు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని రైల్వే



క్వార్టర్స్ చివర సింగరేణి పైప్ లైన్ లీకేజ్ వల్ల రోడ్డు నువ్వు తవ్వాలని, వాహనాలు రాక పక్కకు ఏరా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, డ్రైనేజీ నుంచి దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వార్డులోని ప్రధాన సమస్యలు అధికారులకు వివరించారు. సభలో అధికారులు, అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, సౌజన్య, ఆర్ పి లు ప్రభ, గౌతమి, ఎఎన్ ఎం భవాని, ఆశ వర్కర్ దేవిక, వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి టీకా

**రుద్రంపూర్, జూన్ 8 ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలోని సోమవారం వైద్యులు హెచ్పివి టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ కోసం 2011 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2012 జూన్ 1 తేదీ మధ్య జన్మించిన 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య జన్మించిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు ఈ టీకాను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. శివకృష్ణ, సిహెచ్ఓ మహేందర్, ఏఎన్ఎంలు ఎం ఎస్.లక్ష్మి కృ, పి .అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేఖ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి...

- గుర్తింపు సంఘంగా ఉన్నా కాని వివక్షత చూపుతున్న యాజమాన్యం...
- పోరాటానికి ఏఐటీయూసీ సిద్ధం...
- యాజమాన్యం ఆటలు ఇక సాగవ్ ఇక ఉపేక్షించేది లేదు
- యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసిన గుర్తింపు సంఘం




**రుద్రంపూర్, జూన్ 8 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్సీఓఏ క్లబ్లో ఏఐటీయూసీ కేంద్ర కౌన్సిల్ సమావేశం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ్యులు, ఎఐటియుసి గౌరవ్యక్షులు కూనంనేని సాంబశివరావు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ ప్రసంగాలలో సింగరేణిలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రస్తావిస్తూ, యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు భంగం కలిగించే చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇటీవల గోలేటి నుండి కొత్తగూడెం వరకు నిర్వహించిన సింగరేణి జాత విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్త, కార్మికునికి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. సమావేశంలో సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించి, ఈ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన రూ.56 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని, అదేవిధంగా కొత్త గనుల ప్రారంభం, మెడికల్ బోర్డు నిర్వహణ, 20252026 లాభాల వాటాల్లో 40 వాటా చెల్లించాలని, మారుపేర్ల - విజిలెన్స్ కేసుల పరిష్కారం,సొంత ఇంటి పథకం అమలు,పెర్క్స్ పై ఆదాయపు పన్ను భారం యాజమాన్యమే భరించడం, క్లర్క్ పోస్టుల భర్తీ, ఇతర పెండింగ్లో ఉన్న డిపార్ట్మెంట్ల పోస్టుల వెంటనే భర్తీ చేయాలన్నారు. 400 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని, డిస్మిస్ అయిన కార్మికులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, సహజ మరణం పొందిన కార్మిక కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా, ఓవర్మెన్లు ప్రమోషన్లు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. దాదాపు 30 డిమాండ్ల సాధన కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సోమవారం సాయంత్రం సింగరేణి యాజమాన్యానికి అధికారికంగా సమ్మె నోటీసు అందజేసిందని నాయకులు ప్రకటించారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు ఉద్యోగ భద్రత పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్. కే షబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, మిర్యాల రంగయ్య, సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మడ్డి ఎల్లయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, వీరస్వామి, అన్ని ఏరియాలో బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, టౌన్ పార్టీ కార్యదర్శి జములయ్య, కొత్తగూడెం కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కొమరయ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో మెరిసిన ఆణిముత్యాలు...

- ర్యాంకులు సాధించిన చిన్నారులను

అభినందించిన ప్రభుదయాళ్...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 8 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఒకటవ, రెండవ ర్యాంకులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకే వన్నె తెచ్చి ఉన్నత పాఠశాలకు, తల్లిదండ్రులకు వన్నెతెచ్చిన చిన్నారులు. ఒకటవ ర్యాంకును సాధించిన మామిడి ప్రత్యూష కు 545 మార్కులు వచ్చాయి. రెండవ ర్యాంక్ వచ్చిన పల్లపు శ్రీలేఖ 537 మార్కులు సాధించి తోటి విద్యార్థులను సైతం ఆశ్చర్యపరిచారు. సదరు విద్యార్థుల తల్లీ తండ్రులు కూలీపని చేసుకుంటూ పిల్లల్ని చదివించుకున్నారు. వీరి కష్టానికి పిల్లలు మంచి మార్కులు సాదించడంతో హై స్కూల్ యాజమాన్యం వీళ్లని ఎంతో అభినందించింది. ఇరువిరి విద్యార్థినిలు స్కూల్ కే మంచి పేరు తేవడం తో రిటైర్డ్ ఎంఈఓ ప్రభుదాయల్ ఇద్దరి విద్యార్థినీలను శాలువాలతో సత్కరించడమే కాకుండా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఇరువురి చిన్నారులను ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బూత్ ఏజెంట్లకు రేపు శిక్షణ...

**పాల్వంచ టౌన్, జూన్ 8 ప్రభాతవార్త:**



ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లకు ఈనెల 10న ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించబడునని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెంలో ఈ శిక్షణ ఉంటుందని, పాల్వంచకు చెందిన రూరల్ 1 బూత్ నుండి 33 బూత్ వరకు, టౌన్ 34 బూత్ నుండి 90 వ బూత్ వరకు మొత్తం 90 బూత్ లెవల్ ఏజెంట్లు, పంచాయితీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావలసిందిగా కోరారు.

# శ్రీ కనకదుర్గ దేవస్థానంలో నందీశ్వర స్వామి అభిషేకం, రుద్రహోమం నిర్వహణ

**పాల్వంచ,జూన్ 8,ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 12వ తేదీన శ్రీ నందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి తెలిపారు.మాఘమాస త్రయోదశి సందర్భంగా జూన్ 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం,అష్టోత్తర శతనామార్చన,నీరాజనం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ పూజల్లో పాల్గొనే భక్తులకు శివకృప లభించి



కష్టాలు,దారిద్ర్యం,రుణబాధలు, గ్రహదోషాలు తొలగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే మాసశివరాత్రి సందర్భంగా జూన్ 13వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ ఆవరణలోని యాగశాలలో శాస్త్రోక్తంగా రుద్రహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు రూ.1,516 చెల్లించి తమ గోత్రనామాలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. హోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదం అందజేయనున్నట్లు తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు వాణిశ్రీ**

ఎర్రుపాలెం, జూన్ 8, ప్రభాతవార్త:



ఎర్రుపాలెం మండలంలోని విత్తన దుకాణాలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల ప్రత్యేక అధికారి అయిన వాణిశ్రీ గారు సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అయిన ఎర్రుపాలెం ఎఓ బోయినపల్లి సాయి శివ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ గార్లతో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు మరియు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని మరియు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. హెచ్టీ(గడ్డిమందు తట్టుకునేది)కాటన్ నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన




చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు.మండలంలో 13550 పత్తి విత్తనాల పాకెట్స్ మరియు 15252 మిరప విత్తనాల పాకెట్లు, అలాగే వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు విత్తనాల కోసం ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.



## గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో చేస్తుంది...

**- డిప్యూటీ కమిషనర్ విద్యాలత**

చింతకానీ ప్రభాతవార్త జూన్ 8:

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిప్యూటీ కమిషనర్ విద్యాలత అన్నారు మండల పరిధిలోని నేరడ గ్రామం లో గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామ సభ లో తాను ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు.99 రోజులు ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా గత మూడు నెలలు గా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారనీ ఆమె కొనియాడారు రానున్న కాలం లో పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే దానికోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్



డిప్యూటీ సీఈఓ శ్రీనువాస్ ఎంపిడీఓ చుంచు శ్రీనివాస్ రావు ,ఎంపీవో పర్వీనా మండల అధికారులు రఘు, శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వర్ రావు , ఉపసర్పంచ్ బాల ఏసు వార్డ్ సభ్యులు ద్వాక్రా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు గ్రామ సభ అనంతరం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ లో మొక్కలు నాటారు అంతే గాకుండా గ్రామం లో నిర్మించ తలపెట్టిన నూతన వివో బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఎన్నాళ్ళు అవమానపడాలి..?

**- నియంతల ఓ ప్రజా ప్రతినిధి వ్యవహరిస్తున్నాడంటూ ఆవేదన...**

**- అధికారులమై ఉండి సామాన్యులగా వినే దుస్థితి...**

**- గ్రామసభలో అవమానానికి గురి చేస్తున్నా వైనం...**

**- ఇక భరించలేమంటున్న సంబంధిత అధికారులు..**

**- ఉన్నతాధికారులు పట్టించుకోవాలంటూ విజ్ఞప్తి ....**

చింతకాని ప్రభాతవార్త జూన్ 8:



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న ... ప్రజా సమస్యల పరిష్కరించాలన్న అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ అనేక ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్ళేందుకు నిరంతరం పనిచేస్తూన్న అధికారులను కనీసం గౌరవ మర్యాదలు లేకుండా అనునిత్యం అవమాన పరిచి కించపరుస్తున్నారని ఎన్నాళ్ల ఈ అవమానాలను భరించలని.. మా ఆత్మగౌరవం దెబ్బతింటుందని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న దుస్థితి



మండల పరిధిలోని చిన్న మండల గ్రామం లో దాపరించింది వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో గత కొన్ని నెలలుగా ఆ గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆయా శాఖల అధికారులకు కనీస గౌరవ విలువలు లేకుండా ప్రజా ప్రతినిధి చేస్తున్నాడని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఓ ప్రజా ప్రతినిధి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తే నియంతల వ్యవహరిస్తూ కనీసం అధికారులను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతెందుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో భాగంగా చిన్న మండవ గ్రామంలో ఈ నెల ఎనిమిదవ తేదీన జరిగిన గ్రామసభలో గ్రామస్థాయిలో ఉన్న ఆయా శాఖల అధికారులు అందరు హాజరయ్యారు అంటే అధికారులను కనీసం అట్టి అధికారులను ప్రోటోకాల్ ప్రకారం స్టేజిపై పిలవకుండానే సామాన్యుల ప్రజల్లో పక్కన కూర్చోబెట్టి మీరు అక్కడే కూర్చోవాలి.. మీరు నేను చెప్పింది వినాలి ... మిమ్మల్ని స్టేజి మీద పిలిచేది లేదంటూ రకరకాల మాటలతో మనోవేదనకు గురి చేస్తున్నారని అధికారులు వాపోతున్నారు ఈ గ్రామ సభకు ఆయా శాఖల ఆధికారులు హాజరైనప్పటికీ కనీసం వారిని పట్టించుకోకుండా ఒక్కడే నియంతల వ్యవహరిస్తున్నాడని ఆక్రందన వెల్లడించారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా అవమానాలను గుర్తించి భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కనీస గౌరవ విలువలు కాపాడేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.




## అనారోగ్యంతో రేషన్ డీలర్ వెంకటరమణ మృతి

ఎర్రుపాలెం జూన్ 8 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బాణాల వెంకటరమణ(47) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణవార్త గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన వెంకటరమణ మృతిపై పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**- ఏఓ పసునూరి వినయ్కుమార్ తనిఖీలు...**

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని విత్తన దుకాణాలు ఏవో. సీడ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సోమవారం తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ సమీపిస్తున్న సందర్భంగా వచ్చినటువంటి విత్తనాలు వాటికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. విత్తనం అమ్మే డీలర్లు కచ్చితంగా ఇన్వాయిస్లు పిసిలు కలిగి ఉండాలని స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సరియైన డాక్యుమెంట్స్ లేకుండా విత్తనాలమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అందరూ విత్తన చట్టం 1966 లోబడి విత్తనాల అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా తెలుగులోనే రాయాలని సూచించారు. బీగి కాటన్ న నిషేధించబడినదని ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ గ్రామాలలో రాత్రిపూట ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి మరియు పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని డీలర్లకు సూచించారు. ఎటువంటి సమాచారం వచ్చినా వెంటనే మండల వ్యవసాయ అధికారి కానీ దగ్గర్లో ఉన్న పోలీస్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి

**- గ్రామ సభలో గౌతంపూర్ సర్పంచ్ కళ్యాణి**

రుద్రంపూర్, జూన్ 8 ప్రభాతవార్త:



పంచాయతీ సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ప్రజలు పూర్తి సహకారం అందించాలని గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ సభావత్ కళ్యాణి అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. పారిశుద్ధం, ఇందిరమ్మ ఇండ్లు, వ్యర్థాల నిర్వహణ తదితరు అంశాలపై ప్రసంగించారు. వర్షాకాలంలో పరిశుద్ధానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో సుభాషిని, పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, జూన్ 8 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హత మేరకు వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే అంశాలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్**

**కొత్తగూడెం టౌన్, జూన్ 8 ప్రభాతవార్త:** నిరుద్యోగ సమస్యను రూపుమాపడం చేతగాని ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదని, మోసపూరి.త వాగ్దానాల చేసి యువతరం ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత పాలకులు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్కే ఫహీమ్ దాదా అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ అంకితక్కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఆశలతో ప్రభుత్వాలకు అధికారాన్ని కట్టబెట్టిన యువత బ్రతుకులు నట్టేట పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా ఉన్నవారికే అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నెట్టుకొస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను తీసుకొచ్చి ఉద్యోగ భద్రతను దూరం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటం, మౌళిక వసతుల కొరత, నిధుల లేని కారణంగా ప్రభుత్వ విద్య నానాటికీ బలహీన పడుతోందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్కే ఖయ్యూమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రసూల్, రౌతు సురేష్, దాసరి శివ, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులను కట్టుబానిసలుగా చూడటం సరికాదు...

**- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం**

**- ప్రాజెక్టులకు కొమరయ్య, శేషగిరిరావు, విఠల్ రావు పేర్లను పెట్టాలి**

**- యాజమాన్యానికి నేడు సమ్మె నోటీస్ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని**




**కొత్తగూడెం, జూన్ 8 ప్రభాతవార్త:** కార్మికుల శ్రమ శక్తితో మనుగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ, అదే సంస్థల్లో అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ప్రభుత్వాలు, యాజమాన్యం కట్టుబానిసలుగా చూడటం సరైంది కాదని, కార్మిక సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండురోజులుగా వర్కర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు రుద్రంపూర్లో ఆర్సిఓఎ క్లబ్లో జరిగాయి. చివరి రోజు సోమవారం ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేసిన విలేకరుల సమావేశంలో, కూనంనేని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారుబాతులా వాడుకుంటున్నాయని, సంస్థ మనుగడకు పాటుపడుతూ ఉత్పత్తిని, ఆదాయాన్ని పెంచే మార్గాలను వదిలిపెట్టి సంస్థలో ఉన్నదాన్నంతా దోచుకుని సంస్థ మూసివేసే దశకు చేరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక యంత్రాల ద్వారా సంస్థ పనులు చేయించి కార్మికులు లేకుండా చేయలనే ఉద్దేశ్యంతో ఉన్నారని చెప్పారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బొగ్గులో నాణ్యత లేదనే సాకులు చూపుతున్నారని, నాణ్యత, నాణ్యత తక్కువగా ఉన్న బొగ్గును కలిపి అవసరమైన పరిశ్రమలకు విక్రయించేందుకు దృష్టి సారించాలని చెప్పారు. దీనిని సాకుగా చూపి సింగరేణి మనుగడను దెబ్బతీయాలని చూస్తే ఊరుకోమని చెప్పారు. సంస్థ నష్టాల్లో నడుస్తోందంటూ చెబుతున్నారని, ఎవరి వల్ల నష్టాలు వచ్చాయని, ఎందుకు వస్తున్నాయని, దానికి కారణాలు ఎంటో తెల్పాలన్నారు. ఈ 12 ఏక స్వరాష్ట్రంలో గత ఈ ప్రభుత్వంలో వచ్చిన ఆయం లాభాలు మసలవదుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా చోద్యం చూడటం సరైంది కాదన్నారు. సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్నప్రాజెక్టులకు కార్మిక నేతలు కొమరయ్య, శేషగిరి రావు, విఠల్ రావు పేర్లను పెట్టాలని డిమాండ్ చేశారు. సంస్థలో మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సొంతింటికి రుణసదుపాయాన్ని కల్పించాలని, డిపెండ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిపార్ట్మెంట్ పోస్టులు భర్తీ చేయాలని, సహజ మరణం పొందిన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, 30 డిమాండ్ల సాధనకు గుర్తింపు సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ మేరకు సోమవారం యాజమాన్యానికి సమ్మె నోటీస్ అందిస్తున్నామని, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయకుంటే ఆర్జిసి సమ్మెకు మించిన సమ్మెను చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మిర్యాల రంగయ్య,,కె సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, వంగా వెంకట్, వీరస్వామితో పాటు అన్ని ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లోకానికి కొమురయ్య అందించిన సేవలు చిరస్మరణీయం

**- ఎనిమిది గంటల పనివిధానం సాధించిన ఘనత కొమురయ్యదే**

**- సంఘటిత, అసంఘటిత కార్మికుల ఆశాజ్యోతి మనుబోతుల**

**- యూనియన్ కొమురయ్య కాంస్య విగ్రహ పునప్రతిష్ట**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జూన్ 8 ప్రభాతవార్త:** సింగరేణి కార్మిక లోకానికి మనుబోతుల కొమురయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు మనుబోతుల కొమురయ్య (యూనియన్ కొమురయ్య) కాంస్య విగ్రహాన్ని ఆయన పునప్రతిష్ఠించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గుగనుల్లో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత మనుబోతుల కొమురయ్యదేనని కొనియాడారు. నాటి రోజుల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య తన వీరోచిత పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని గుర్తుచేశారు. ఆనాడు భూగర్భగనులలో అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. పది సంవత్సరాలలోపు వయసున్న చిన్నపిల్లలతో పనులు చేయించుకునే అమానవీయ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించి, సింగరేణి బొగ్గు గనుల్లో బాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్తి పలికించిన మహోన్నత వ్యక్తి, సంఘటిత, అసంఘటిత కార్మికుల ఆశాజ్యోతి కొమురయ్య అని ప్రశంసించారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా కార్మికులకు ఎనలేని లబ్ది చేకూర్చారన్నారు. పలు జాతీయ వేతన ఒప్పందాలు, చారిత్రాత్మక సమ్మె పోరాటాల ద్వారా నల్లసూర్యులైన కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం ప్రాంత సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేసి ఎన్నోపోరాటాలు నిర్వహించి హక్కులు సాధించిపెట్టారని, కార్మికుడికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా ఇచ్చిన మహనీత కొమురయ్య అని అన్నారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకుని కార్మిక హక్కుల రక్షణకై, ఆశయ సాధనకై కార్మికులంతా కదలాలని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, యూనియన్ కేంద్రకమిటీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, మిర్యాల రంగయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, ఎస్ వి రమణమూర్తి, వి మల్లికార్జున్ రావు, కె సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, కొమురయ్య కుటుంబ సభ్యులు శైలజ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# సీతామహాలక్ష్మి జన్మదినం.. సేవా కార్యక్రమాలతో సార్థకం

**- రామరాజు యాకన్న ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ**

**- వైద్యులు, నర్సుల భాగస్వామ్యం**



**ఖమ్మం వైద్య విభాగన్, జూన్ 8(ప్రభాతవార్త):**

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి శ్రీమతి సీతామహాలక్ష్మి జన్మదిన వేడుకలను సోమవారం సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు యాకన్న ఆధ్వర్యంలో ఖమ్మంలోని సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సమాజ సేవే నిజమైన జన్మదిన వేడుక అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోగులకు పండ్లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సిబ్బంది సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మానవతా దృక్పథాన్ని చాటినందుకు హాజరైన వారు రామరాజు యాకన్నను అభినందించారు. జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.




# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- గర్భిణీలు సేవలను వినియోగించుకోవాలి**



**ఖమ్మం వైద్య విభాగం, జూన్ 8(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షి త మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 09062026 (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. డి. రామారావు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన, సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించడం, తల్లి శిశు మరణాలను తగ్గించడం మరియు హైరిస్క్ గర్భధారణలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అందించబడే సేవలు వివరిస్తూ.. గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు, రక్తపోటు, బరువు, రక్తహీనత (అనీమియా ) పరీక్షలు, రక్తం, మూత్ర పరీక్షలు, ఇతర అవసరమైన ల్యాబ్ పరీక్షలు చేపించుకోవాలరాన్నారు. గర్భస్థ శిశువు ఎదుగుదల అంచనా అవసరమైన వారికి అల్ట్రా సౌండ్ (అల్ట్రాసౌండ్ ) సేవలుహైరిస్క్ గర్భిణీల గుర్తింపు మరియు ప్రత్యేక పర్యవేక్ష ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల పంపిణీప్రసవానికి ముందు మరియు తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, కుటుంబ మద్దతుపై కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. డీఎంహెచ్ఓ సూచనలు తెలియపరుస్తూ.. గర్భిణీలు తప్పనిసరిగా తమ మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ (ఎంసీపీ ) కార్డు వెంట తీసుకురావాలి. కనీసం నాలుగు ఏ ఎన్ సి చెకప్‌లు చేయించుకోవాలి. హైరిస్క్ గర్భిణీలు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. కుటుంబ సభ్యులు గర్భిణీలను సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి సేవలను పొందేలా సహకరించాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ హెల్త్ సెంటర్లు లలో ఈ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షి త మాతృత్వం – ఆరోగ్యకరమైన శిశువు లక్ష య సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. డి. రామారావు కోరారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్‌కు రెండు వైపులా మెట్లు నిర్మించాలి

**- మంత్రి పొంగులేటికి స్విమ్మర్స్ అసోసియేషన్ వినతి**



**ఖమ్మం జూన్ 8, ప్రభాతవార్త:**

గురుదక్షి ణ ఫౌండేషన్ సమీపంలో మున్నేరు కు నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ కు ఇరువైపులా మెట్లు నిర్మించాలని ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ తరుపున సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సుమారు ఐదు వందల మంది పురుషులు, మహిళలు, పిల్లలు మున్నేరు లో ఈత కొడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని, గురుదక్షి ణ ఫౌండేషన్ గేట్ నుండి మున్నేరు ఒడ్డు వరకు సరైన రోడ్డు సదుపాయం లేక స్విమ్మర్స్ ఇబ్బంది పడుతున్నారని, తమ అసోసియేషన్ తరపున రోడ్ సౌకర్యం కల్పించాలని, మున్నేరు రిటైనింగ్ వాల్ కు ఇరువైపులా మెట్లు నిర్మించాలని చేసిన విజ్ఞప్తికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, ఒకటో వార్డు కౌన్సిలర్ చింతమళ్ళ రవీందర్, కోశాధికారి కొమరగిరి సుమన్, ఉపాధ్యక్షులు తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా, సహాయ కార్యదర్శులు బొజ్జా ప్రసాద్, దామోదర్, రాంరెడ్డి, సీతారాములు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, డీపీఓకు ఫిర్యాదు..

**- మాజీ సర్పంచ్ కుంజా నాగమణి**

**ములకలపల్లి జూన్ 8 ప్రభాతవార్త :**



మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన చెట్లను కొంతమంది వ్యక్తులు నరికివేసిన ఘటనపై మాజీ సర్పంచ్ కుంజా నాగమణి, ముత్యాలంపాడు గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు పొడియం వీరనాగు సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు డీపీఓ విద్యాచందన లను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ నిధులతో రహదారి ఇరువైపులా నాటిన చెట్లు ప్రస్తుతం గ్రామస్తులకు, పశువులకు నీడనిస్తున్నాయని తెలిపారు. అయితే ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున కొంతమంది కావాలనే ఉద్దేశంతో టేకు, వేప, కానుగ వంటి విలువైన వృక్షాలను నరికివేశారని ఆరోపించారు. చెట్లు నరకవద్దని అడ్డుకున్న సమయంలో తనపై దుర్భాషలాడడంతో పాటు దాడికి కూడా పాల్పడ్డారని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో మరియు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే చెట్లు నరికివేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించడంతో పాటు పర్యావరణానికి హాని కలిగిస్తున్న వ్యక్తులు మరియు నిరక్ష ్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు డీపీఓను కోరినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు చర్యలు తీసుకోని యెడల న్యాయపోరాటానికి సైతం తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆమె వెంట వార్డు సభ్యులు ఉన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 8:**

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లకావత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామాల ని ం ా ్మ ణ ం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో తీ న ు కో వ ల ని న ముందస్తు జాగ్రత్తలు, కాల్వల శుభ్రత, నీటి నిల్వలు నివారణ, పారిశుద్ధ్య చర్యల ప్రాధాన్యత గురించి వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పలు అభివృద్ధి పనులు, వాటి ద్వారా గ్రామాలకు కలిగే ప్రయోజనాలు, ప్రజల భాగస్వామ్యం గురించి వివరించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు చేయవలసిన పంటలు, వ్యవసాయశాఖ అందిస్తున్న సేవలు, సలహాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అర్హులైన లబ్ధిదారులు పొందగల ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామసభలు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే అత్యంత ప్రభావవంతమైన వేదికలని పేర్కొన్నారు. గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ సభలకు హాజరుకాని అధికారుల వివరాలను సమర్పించాలని ఎంపీడీవోను ఈసందర్భంగా ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, ఎంపీడీవో తాళ్లూరి రవి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎంపీఓ తులసీరాం, ఈజీఎస్ ఏపీవో రామారావు, వెలుగు సిసి బండ్ల మధుసూదన్ రావు, షీల్డ్ అసిస్టెంట్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అప్రెంటిస్ మేళా విజయవంతం

## - మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:**

మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో సోమవారం నిర్వహించిన నేషనల్ అప్రెంటిస్ మేళా విజయవంతమైనట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా నిర్వహిస్తున్న నేషనల్ అప్రెంటిస్ మేళాలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో నిర్వహించిన అప్రెంటిస్ మేళాకు హైదరాబాద్ కు చెందిన వి ఎల్ ఆర్ ఫెసిలిటేటర్స్, శక్తి హార్మోన్స్, వోహిత్ టర్బోలు, విజయవాడకు చెందిన ఎల్ అండ్ టి కంపెనీ అమరావతి,వి ఎం బంజర కు చెందిన తాళ్లూరి టెక్నాల్స్, భద్రాచలం కు చెందిన ప్రథమ ఐటిసి, మణుగూరు కు చెందిన చాతుర్య ఇంజనీరింగ్ వర్క్స్ ఏపీపై ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ కంపెనీలు హాజరు కావడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈ అప్రెంటిస్ మేళాకు సుమారు సుమారు వందమంది వరకు హాజరు కావడం జరిగిందన్నారు. హాజరైనవారిలో 34 మందిని ఆ కంపెనీలో ప్రతినిధులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన వారిని నేరుగా కంపెనీలకు హాజరు కావాలని తెలిపారు. ఈ మేళాకు హాజరు కాలేని వారు కూడా నేరుగా ఐటిఐ కి వచ్చినట్లయితే ఆ కంపెనీలకు పంపించడం జరుగుతుందన్నారు. కావున ఐటీఐ పూర్తి చేసిన వారు అప్రెంటిస్ కోసం ఎప్పుడైనా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో



సంప్రదించవచ్చని తెలిపారు. ఐటిఐ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు అప్రెంటిస్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వం ఐటిఐ ట్రెనింగ్ ఆఫీసర్ జి రవి, సూపరింటెండెంట్ జ్యోతిరాణి, సీనియర్ అసిస్టెంట్ సాధన, ఏటీవోలు జీవీ కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, ఏ నరసయ్య, వేణుగోపాల్ నాయుడు, డి మహేష్, కొమరం ధర్మయ్య, ఏటిసి మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.






# జూన్ 11న మణుగూరులో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్

**అశ్వాపురం, ప్రభాతవార్త,జూన్ 08:**




జూన్ 11వ తేదీన మణుగూరు పట్టణంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహా సభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కుమ్మరిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది,ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జూన్ 11వ తేదీ మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగవ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలలో భద్రాద్రి జిల్లాలో పేదలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పోరాటాలు రూపొందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కార్మికులకు రెండు ఫోటోలు పద్ధతి వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో గ్రామీణ పేదల బ్రతుకులు భారంగా మారాయని,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు కల్పన చేయడం కోసం జిల్లా మహాసభ జరుగుతుందన్నారు.ఈ మహాసభలలో సంఘం ఆలిండియా కార్యదర్శి బి వెంకట్,జాతీయ కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నారు కనకయ్య పాల్గొంటారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవి స్తున్నారని,80 శాతం మంది మహిళలు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఎటువంటి భద్రత కల్పించడం లేదని,వ్యవసాయ కార్మికుల జీవితాలు వారి శ్రమను నమ్ముకుని ఉన్నాయన్నారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ కార్మికులకు ఇండ్లు ఇంటి స్థలాలు సాగు భూమి వంటి మౌలిక సౌకర్యాలను కల్పించడంలో నిరక్ష ్యం చేస్తున్నారని,ఎక్కువమంది వ్యవసాయ కార్మికులు సామాజిక అణిచివేతలకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా ధనవంతులు వందల కోట్ల ఆస్తిపరులుగా మారుతూ సమాజంలో తీవ్రమైన అంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. పేదరిక నిర్మూలనకు నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.అందుకే తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇంటి స్థలాలు ఇవ్వాలనే పోరాటాలు చేస్తూ వ్యవసాయ కార్మికులకు అండగా నిలిచామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూముల సాగుదారులకు, ఇంటి స్థలాల పోరాటం చేస్తున్న పేదలకు, ఉపాధి కూలీలకు, వ్యవసాయ కూలీలకు అండగా అనేక ఆందోళనలు పోరాటాలు వ్యవసాయ కార్మిక సంఘం చేస్తుందన్నారు.

అశ్వాపురం మండలంలో అనేక భూ ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సంఘానికి ఉందన్నారు.

## - వ్యవసాయ కార్మిక సంఘం నూతనమండల కమిటీ ఎన్నిక

తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం అశ్వాపురం మండల అధ్యక్ష కార్యదర్శులుగా దండి రాములు,మోకాళ్ళ రమేష్ లుఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11 మందితో నూతన కమిటీ ఏర్పడిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్,టిఏజిఎస్ నాయకులు పాయం నరసింహారావు, వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం మండల నాయకులు పాయం విజయ, మోకాళ్ళ తిరుపతమ్మ, లక్ష్మీ ్మనారాయణ ,బొడ్డు రాములు,దినేష్,కొర్స ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ

## - ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:**

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని దీనిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని దీనికి సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు.ఆయన సోమవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో రాయల బిక్షం అధ్యక్షతన నిర్వహించిన ఏఐటీయూసీ మణుగూరు మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు . కార్మికులు ఎన్నో సంవత్సరాలుగాపోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు బార్కోడ్లుగా విభజించి రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, దీనివలన కార్మికుల యొక్క ప్రయోజనాలు నాశనం అవుతాయని అన్నారు.




ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ ్మకుమారి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ ్మనారాయణ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు,..సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, మాజీ ఎంపీపీ ఎడారిరమేష్,ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్ వేర్పుల మల్లికార్జున్, తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు, ఇమాముద్దీన్, బోసెట్టి సంపత్, మురళి, సిరి గద్దె సతీష్, ఎం. ఏ .రాజు, పగిడయ్య, కన్నెబోయిన ప్రసాద్, కోడిమల్ల సుజాత, ఆదర్ల రాములు, రాంబాబు, కణతాలకోటయ్య ,యాకూబ్ ,లింగస్వామి, యాకయ్య, తదితరులుపాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీలో వేగంగా నక్ష సర్వే పనులు

## - జిల్లా కలెక్టర్ అంకిత్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:**



అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు (నక్ష) కార్యక్రమాల పురోగతిపై సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామ కృష్ణ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నక్ష పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైన ప్రాంతాల్లో సర్వే, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి, రోవర్ పరికరాల ద్వారా క్షేత్రస్థాయి పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లోని అన్ని ఆస్తులకు ఖచ్చితమైన సర్వే జరిపి, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడీఓసీ కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో మణుగూరు మున్సిపాలిటీ నక్ష పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైందని, అక్కడ సర్వే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 రెవెన్యూ వార్డులను 97 బ్లాక్‌లుగా విభజించి, మొత్తం 7,524 ఆస్తులను గుర్తించామని చెప్పారు. వీటిలో ఇప్పటివరకు 5,064 ఆస్తుల సర్వే పూర్తయిందని, 2,074 ఆస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ ముగిసిందని తెలిపారు.నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు పారదర్శక భూ రికార్డులను అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏడీ (సర్వే) శ్రీనివాస్, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మణుగూరులో ఐఎఫ్‌టీయూ నేత మిడిదొడ్ల నాగేశ్వరరావు మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:**

సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమొక్రసీ మణుగూరు డివిజన్ నాయకులు, ఐఎఫ్‌టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు సోమవారం మరణించారు. ఆయన భౌతికకాయానికి సిపిఐ (ఎంఎల్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మణుగూరు డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబుతో పాటు అన్ని పార్టీ లనాయకులు మృతదేహాన్ని సందర్శించి వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎఫ్‌టీయూలో కీలక పాత్ర పోషిస్తూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడారని, నిత్యం కార్మికుల్లోనే ఉంటూ పనిచేశారని కొనియాడారు. ఆయన మరణం విప్లవ



కార్మిక ఉద్యమాలకు తీరని లోటన్నారు. మిడిదొడ్ల నాగేశ్వరరావు అంత్య క్రియలు మంగళవారం ఉదయం 09 గంటలకు మణుగూరులో జరుగుతాయని, అందరూ హాజరుకావాలని సిపిఐ (ఎంఎల్ ) జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన - ఏడిఏ లాల్చంద్

**- డీలర్లు నకిలీ విత్తనాలమ్మితే లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించారు**



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) లాల్చంద్ టేకులపల్లి వ్యవసాయ శాఖ అధికారి నీరుడు అన్నపూర్ణత కలిసి రైతులు విత్తనాలు లైసెన్స్ పొందిన దుకాణాలను దారుడు నుంచే కొనుగోలు చేయాలని మలకశాతం పర్మిషన్ ఉందా లేనిదీ రిజిస్టర్ బోర్డును పరిశీలించి ఎవరైనా ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులు నమ్మదగిన డీలర్ల నుంచి కొనుగోలు చేసి 90 శాతం వర్షపాతం నమోదయితేనే విత్తనాలు వేసుకొని పంట సాగు చేయాలని సూచించారు.

# బడి ఈడు పిల్లలును సర్కారు పాఠశాలల్లో చేర్పించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి, డ్రాపౌట్లను తగ్గించడానికి టేకులపల్లి మండలకేంద్రంలో ఉన్నఖి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ దివ్యాంగ , ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మా. ఇంటింటా బడిబాటఖి కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కరపత్రాలు, బ్యానర్లు, ద్వారా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు వంటి సౌకర్యాలను వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.బడిబాట ప్రచారం ,ఇంటింటా సందర్శన , ఇంటింటికీ తిరిగి బడి వయస్సున్న పిల్లలను




గుర్తిస్తున్నారు.సదుపాయాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు మరియు ఇతర సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. స్కూల్ మానేసిన విద్యార్థులను, బడి ముఖం చూడని చిన్నారులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రేరణ చేస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటుకు పంపించకుండా సర్కారు పాఠశాలల్లో చేర్పించాలని, ప్రివేటు పాఠశాలల్లో వేల రూపాయలు ఫీజులు చెల్లించినప్పటికి నాణ్యమైన విద్యా అందక తల్లిదండ్రులు ఒత్తిడికి గురికాకూడదని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఇంగ్లీషు మీడియం విద్య అందుబాటులో వుందని , నాణ్యమైన విద్యా ప్రభుత్వ పాఠశాల ద్వార మాత్రమె సాధ్యమని తెలియజేస్తూ ఇంటింటా ఊరు వాడ తిరుగుతూ బాడిఈడు పిల్లలందరినీ సర్కారు పాఠశాలల్లో చెర్పించే విదంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు రమేష్, శ్రీను, నరసింహ, ఈరు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 08:

చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ కోర్సా అలివేలు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయటం జరిగింది.గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో ముత్యాలరావు హాజరై వివిధ పథకాల గురించి పంచాయతీ ప్రజల సమస్యలపై మాట్లాడుతూ ప్రజలందరూ ఈ వర్షాకాలంలో ఇళ్లలో మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ తాగునీటి విషయంలో ప్రజలందరూ శుభ్రత పాటించాలని,ఏవైన త్రాగునీటి సమస్యలు ఏర్పడితే తక్షణమే గ్రామ పంచాయతీ వారికి తెలియజేయాలని,పైప్ లైన్ లీకేజీ ఉన్న దగ్గర వెంటనే మరమ్మత్తులు చేయాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని ప్రజలకు సూచనలు చేశారు. పంచాయితీ లో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు వచ్చిందని త్వరలోనే 60 వేల నీరు నిల్వ ఉండే వాటర్ ట్యాంక్ మంజూరు అయిందన్నారు. వ్యవసాయ ఏఈఓ మాట్లాడుతూ పంటలను వేసే ముందు అధికారులు చెప్పే సూచనలు



పాటించి అధిక దిగుబడులు పొందోచ్చని అన్నారు.కార్యక్రమంలోఎపిఓ సీతారామయ్య,ఎంఈఓ వీరస్వామి,ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ వార్డు సభ్యులు సౌభాగ్యం, సురేష్,సాయమ్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి,వివిధ శాఖల అధికారులు,వెలుగు సిసి కళావతి ఏఎన్ఎం సాగరిక, జిపిఓ రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు అరుణకుమారి మంగతాయి,వివోఏ సునీత ఆశ వర్కర్ ప్రశాంతి పంచాయతీ సిబ్బంది మహిళలు ప్రజలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ దరఖాస్తులు

**- ఎంపిడిఓ సంకీర్త్**

పినపాక,ప్రభాతవార్త,జూన్ 08:

గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ట్రైకోర్ స్కిల్ డెవలప్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌ఫేజ్ 1 కింద పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చారని ఎంపిడివో సంకీర్త్ తెలిపారు.మండల కార్యాలయం నుంచి సోమవారం మాట్లాడుతూ భద్రాచలం,ఇల్లందు, అశ్వారావుపేట,ఖమ్మం, కొత్తగూడెం కేంద్రాల్లో వివిధ రంగాలకు సంబంధించిన శిక్షణలు నిర్వహించనున్నారన్నారు.ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్,జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, డొమెస్టిక్ ఐటీ హెల్ప్‌డెస్క్అటెండెంట్, వేర్‌హౌస్ అసోసియేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్,బ్యూటీ థెరపిస్ట్,సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్,ఫుడ్ అండ్ బెవరేజ్ సర్వీస్ అసోసియేట్,గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్,మల్టీ స్కిల్ టెక్నీషియన్ తదితర కోర్సులను అందిస్తున్నారన్నారు.18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులన్నారు.కోర్సును బట్టి 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్హతలు నిర్ణయించారని శిక్షణ కాలవ్యవధి 70 రోజుల నుంచి 178 రోజుల వరకు ఉంటుందన్నారు.గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అయన కోరారు.శిక్షణా కేంద్రాలకు నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.లేదా కింద ఇచ్చిన లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండల యువతకు సూచించారు

ITDA BHADRACHALAM
TRICOR - SKILL DEVELOPMENT ACTION PLAN FOR PHASE -I

| S.No | Name of the Training Centre | Course Name | Age | Qualification | Duration in Days |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Youth Training Centre, Behind Girijan Bhavan Bhadrachalam | Embroidery Machine Operator | 18-35 | 5th Class & Above | [illegible] |
| 2 | | Junior Software Developer | 18-30 | Intermediate | 94 |
| 3 | | CRM Domestic Non-Voice | 18-30 | Intermediate | [illegible] |
| 4 | | Domestic IT Helpdesk Attendant | 18-30 | SSC & Above | [illegible] |
| 5 | | Warehouse Supervisor | 18-30 | Intermediate | [illegible] |
| Sub Total (A) | | | | | |
| 1 | Youth Training Centre, Opp. Govt Degree College [illegible] | Warehouse Associate | 18-30 | SSC & Above | [illegible] |
| 2 | | Domestic Data entry Operator | 18-30 | SSC & Above | [illegible] |
| 3 | | Specialized Sewing Machine Operator | 18-35 | SSC & Above | 94 |
| 4 | | Hand Embroiderer | 18-35 | 8th Class & Above | [illegible] |
| 5 | | Goat and Sheep farmer | 18-35 | 5th Class & Above | 70 |
| 6 | | General Duty Assistant | 18-35 | SSC & Above | 94 |
| 7 | | Micro-Irrigation Technician | 18-35 | Intermediate | [illegible] |
| Sub Total (B) | | | | | |
| 1 | Girijan Bhavan, Aswaraopeta | Self Employed Tailor | 18-35 | 8th Class & Above | [illegible] |
| 2 | | Domestic Data entry Operator | 18-30 | SSC & Above | [illegible] |
| 3 | | Consignment Booking Assistant | 18-30 | 8th Class & Above | [illegible] |
| 4 | | Beauty Therapist | 18-35 | SSC & Above | 108 |
| 5 | | Bridal fashion and Portfolio Makeup Artist | 18-35 | SSC & Above | 122 |
| Sub Total C | | | | | |
| 1 | ITDA Skill Training centre, Khammam | Warehouse Executive | 18-30 | SSC & Above | 117 |
| 2 | | Junior Software Developer | 18-30 | Intermediate | 94 |
| 3 | | Wellness therapist | 18-35 | 8th Class & Above | 117 |
| 4 | | Guest Service Associate (Food and Beverage) Level-4 | 18-30 | SSC & Above | 108 |
| 5 | | Food & Beverage Service Associate | 18-30 | SSC & Above | 108 |
| Sub Total (D) | | | | | |
| 1 | [illegible] Building, Pragathi Maidan, Kothagudem | Bridal fashion and Portfolio Makeup Artist | 18-35 | SSC & Above | 122 |
| 2 | | Beauty Therapist | 18-35 | SSC & Above | 108 |
| 3 | | Warehouse Executive | 18-30 | SSC & Above | 117 |
| 4 | | Guest Service Executive (Front Office) Level 4.5 | 18-30 | SSC & Above | 113 |
| 5 | | Food & Beverage Service Associate | 18-30 | SSC & Above | 108 |
| 6 | | Multi Skill Technician | 18-35 | Intermediate | 94 |
| Sub Total (E) | | | | | |
| Grand Total (A+B+C+D+E) | | | | | |

ITDA Bhadrachalam
Skill Development Trainings

Scan for Registration

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ



పంచాయతీ భావోజితండా గ్రామానికి చెందిన భూక్య నాగేశ్వరావు కు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్, ఈది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర వైఫల్యాలను నిరసనగా సీపీఐ ఆందోళన

**- పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలను తగ్గించాలి**

**- పేద మధ్యతరగతి వారికి సబ్సిడీపై రేషన్ వస్తువులు అందించాలి**

పినపాక,ప్రభాతవార్త,జూన్ 08:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత,ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా జూన్ 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళనకు పెద్ద ఎత్తున మండల ప్రజలు తరలిరావాలని సిపిఐ మండల కార్యదర్శి తోగటి కుమార్ మండల పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్నా నిర్ణయాలకు రాష్ట్ర ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో నిరక్ష ్యంగా ఉండడంతో ఒకటి,అర తప్ప మిగిలినవి పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని,రైతాంగం, ధాన్యం కొనుగోళ్లు, ఇతర పలు సమస్యల పరిష్కారం అసంపూర్తిగానే ఉండడంతో ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లిందని విమర్శించారు.కేంద్రంలోని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డిజిల్,గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందన్నారు.ఈ ప్రభావం అన్ని రంగాలపై పడిందన్నారు.మరో వైపు ఎరువుల ధరలు పెరగడంతో వ్యవసాయంపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అదానీ,అంబానీలకు వేల కోట్లు రాయితీలు ఇస్తూ సామాన్యుల నడ్డి విరుస్తూ కేంద్రం సహితం ప్రజలపై చిత్తశుద్ధి లేకుండా వ్యవరిస్తుందని దుయ్యబట్టారు. వీటన్నిటిని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పెద్ద సంఖ్యలో రైతులు కార్మికులు ప్రజలు పార్టీ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర్ చారి, సిపిఐ సీనియర్ నాయకులు పద్మనాభ రాజు,మండల సహాయ కార్యదర్శులు కప్పా వెంకటేశ్వర్లు, రమేష్,మన్యం ఐలయ్య, పొనగంటి పురుషోత్తం, వర్ష నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# వరి రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సు

అశ్వారావుపేట రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:

సాంప్రదాయ వరి సాగులో పెట్టుబడులు నానాటికీ పెరిగిపోతూ, సాగునీటి లభ్యత తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో అశ్వారావుపేట మండల వరి రైతులకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై చేంజ్ అలయన్స్, డి బి ఆర్ సి, వరాహ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. స్థానిక రైతువేదికలో సోమవారం జరిగిన ఈ సదస్సులో దేశ రాజధాని ఢిల్లీ నుండి విచ్చేసిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ప్రత్యక్షంగా దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత రోజుల్లో నీటి కొరత, విపరీతమైన విద్యుత్ ఛార్జీల భారం రైతులకు పెద్ద సవాలుగా మారాయి. వీటికి దీటైన పరిష్కారంగా గ్రీన్ ప్యాడీ ప్రాజెక్ట్ లో



భాగంగా ప్రవేశపెట్టిన తడిపొడి సాగు పద్ధతి వరి సాగులో సరికొత్త మార్పుకు నాంది పలకనుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ పద్ధతిని అవలంబించడం ద్వారా వరి దిగుబడి ఏమాత్రం తగ్గకుండానే, అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని వరి రైతులందరూ, ముఖ్యంగా ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలను కునే ప్రతీ ఒక్క రైతు సోదరుడూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహక సంస్థలైన చేంజ్ అలయన్స్, డి.వి.ఆర్.సి వరాహ ప్రతినిధులు ఢిల్లీ వ్యవసాయ శాస్త్రవేత్త బాసబ్, ప్రతినిధులు అల్లాడి దేవకుమార్, హేమ, ఉమామహేశ్వరరావు, బాబ్జి, అఖిల్ మల్హోత్రా, ఆశిష్ లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ నాగాంజలి, ఎఓ శ్రీనివాసరావు, ఏఈఓ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట పంచాయతీలో పోషకాహార కమిటీ సమావేశం

దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త:



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే గ్రామ ఆరోగ్య, పారిశుధ్య, పోషకాహార కమిటీ సమావేశంను సోమవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. త్రాగు నీరు, పారిశుధ్యం, గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు, హెచ్‌పివి వ్యాక్సిన్, క్షయ వ్యాధి, కాన్పు కాన్పు మధ్య గ్యాప్, అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న సేవల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ హెచ్.పి.వి వైరస్ వ్యాక్సిన్ పై అపోహలు పెట్టుకోవద్దని 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యగా మన పిల్లల భవిష్యత్తు కోసం అందిస్తుంది అన్నారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వస్తది కనుక పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## బడిబాటలో భాగంగా డిజిటల్ ప్రచారం

అశ్వారావుపేట రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:

బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల నమోదును పెంచడం కోసం అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత డిజిటల్ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలలో బోధనా తీరును, పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ వాయిస్ ఓవర్ వీడియోను తయారు చేయించి ఫోన్ల ద్వారా ప్రయివేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు చూపించి ఆకర్షిస్తున్నారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిస్తున్నారు. 100 శాతం నమోదు చేయడమే లక్ష్యంగా కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలలున్న నారంవారిగూడెం, ఊట్లపల్లి, వేదాంతపురం, గుర్రాలచెరువు, కేశప్పగూడెం గ్రామాలలో పర్యటించి విద్యార్థుల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులతో పాఠశాల గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరుల పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా దారా

దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త:



దమ్మపేట ప్రముఖ సామాజిక కార్యకర్త మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు వసుమర్తి రామభద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దారాను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామభద్రరావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న ధారా మల్లికార్జునరావుకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం దమ్మపేట మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అత్తులూరి పోసి వెంకట సీతారామరాజు, మండవల్లి సురేష్, చారు గుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో గ్రామ సభల నిర్వహణ

అశ్వారావుపేట అర్బన్, జూన్ 8 ప్రభాతవార్త:




99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో సోమవారం పలు వార్డులలో సభలను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8వ వార్డుల సభలను మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, 9వ వార్డు సభను నందమూరి నగర్ యుపిఎస్ స్కూల్ నందు, 14, 17వ వార్డుల సభలను కాళింగుల బజారులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి శశికళ, వైస్ ఛైర్మన్ జల్లిపల్లి రమేష్ బాబు ల నేతృత్వంలో సాగాయి. ఈ వార్డు సభలలో మున్సిపల్ పాలకవర్గం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు సుదీర్ఘంగా వివరించింది. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ గృహాలను అందించడమే లక్ష్యంగా తాము ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వీటితో పాటు అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు, అలాగే ఉచిత కరెంట్‌ను కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా అందేలా చూస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులను అరికట్టడానికి పట్టణ పరిశుభ్రత ఎంతో కీలకమని పాలకవర్గం పేర్కొంది. ఈ వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించిన ఎమ్మెల్యే

తల్లాడ జూన్ 8: ప్రభాతవార్త



మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగామై దయానంద్ సర్పంచ్ ఉప సర్పంచ్ ను సన్మానించారు ఈ సందర్భంగా కార్యాలయాన్ని కలియతిరిగి పాలకవర్గాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి నాగ నరసింహారావు ఉపసర్పంచ్ చింటూ ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు సర్పంచులు మోనిక గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## నూతనకల్ దర్గాలో అన్నదానం

తల్లాడ జూన్ 8 :ప్రభాత వార్త



మండల పరిధిలోని నూతనకల్ కాసిం షావలి దర్గాలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇటీవల దర్గా ఆలయ ఆవరణలో భక్తులు గ్రామస్తుల సహకారంతో విరాళాలు సేకరించి షెడ్డు నిర్మించారు కార్యక్రమంలో భాగంగా దర్గాను అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో అడపా అనిల్ షెడ్ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించారు ఈ కార్యక్రమంలో రాయల రాము తుమ్మలపల్లి రమేష్, షేక్ నాగుల్ మీరా, వీరబాబు, కళ్యాణపు వెంకటయ్య, తోట శ్రీకాంత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సమన్వయంతో పనిచేస్తూ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

కారేపల్లి జూన్ 8 ప్రభాతవార్త

గ్రామస్తులు సమన్వయంతో పనిచేస్తూ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ జయరాజ్ అన్నారు. మండల పరిధిలోని గుంపెళ్ళ గూడెం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ గుగులోతు కృష్ణవేణి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి సంతోష్ పర్యవేక్షణలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామస్తులు సూచించిన అంశాలను మినిట్స్ లో చేర్చామని ప్రాధాన్యత కనుగుణంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ సమస్యకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడతామన్నారు ఉప సర్పంచ్ శంకర్ ఎం పి హెచ్ సి మాధురి ఏఎన్ఎం నాగమణి ఐకెపి పుష్పలత అంగన్వాడీ సిబ్బంది పంచాయతీ వర్కర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వర్షా బావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య సూచన

**వైరా టౌన్ జూన్ 8 (ప్రభాతవార్త)**

వైరా మండల కేంద్రంలో విత్తనాలు ఎరువులు పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య మండల టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య విత్తన షాపుల్లో విక్రయిస్తున్న కంపెనీ పత్తి విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి షాపు డీలర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం రెండు లక్షల ఎకరాలలో పత్తి ,మరో ఏడు లక్షల ఎకరాలలో ఇతర పంటలు, 13 లక్షల ఎకరాల వరి సాగు, లక్ష ఎకరాలలో మిర్చి



సాగు చేసేందుకు రైతుల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతులు సాగు చేసే పంటలు కు ప్రభుత్వ అనుమతి వున్న కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలని షాపు డీలర్లను ఆదేశించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై నిఘా పెట్టాలని మండల టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఆదేశించారు. నకిలీ విత్తనాలను అమ్మితే పీడీ యాక్ట్ కేసు లు నమోదు చేస్తాం అని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాలవర్షాల వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని పత్తి విత్తనాలను నాటువద్దని రైతులను కోరారు. ఎక్కువ శాతం వర్షాలు కురిస్తే వర్షపాతాన్ని బట్టి పత్తి విత్తనాలు సాగు చేయాలని కోరారు. జూలై 15 వరకు విత్తనాలు నాటుకోవచ్చని తెలిపారు. యూరియా యాప్ ద్వారానే రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. యూరియా కొరత లేదని రైతులు సాగు చేసే పంటలకు సరిపడా యూరియా నిల్వ ఉందని రైతులు అధైర్య పడవద్దని అన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కంది పెసర అపరాల పంటలు సాగు చేసుకోవాలని కోరారు. తనిఖీల్లో మండల టాస్క్ ఫోర్స్ అధికారులు వైరా వ్యవసాయ శాఖ అధికారి మంజు ఖాన్, ఎస్సై పవన్ కుమార్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఓటర్ల సవరణ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**కారేపల్లి జూన్ 8 ప్రభాతవార్త**



సింగరేణి మండలం గాదెపాడు, ఉసిరికాయలపల్లి పాటి మీది గుంపు గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ లో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఓటర్ల సవరణ ఎలా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు పదవ తారీకు లోపు ఈ యొక్క సవరణలోని తప్పులను గుర్తించాలని బిఎల్ బిఎల్ఎ లను ఆదేశించారు .తప్పులకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారుల పనితీరును, ఇంటింటి సర్వేలను, ఓటర్ల మ్యాపింగ్ మరియు సవరణ ప్రక్రియలను స్వయంగా పరిశీలించారు.ఓటరు జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, చిరునామా తదితర వివరాల సవరణ ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ముసాయిదా జాబితాపై వచ్చిన అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోసింగరేణి మండల ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆర్ ఐ టు జగదీష్ జిపిఓ శ్రీనివాస్ గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత తెరుచుకున్న గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాల

## ఎంఈఓ చావా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ

**వైరా రూరల్ జూన్ 8 (ప్రభాతవార్త)**

గత పదేళ్లుగా మూతపడి ఉన్న వైరా మండలంలోని గౌండ్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎం పి పి ఎస్) ఎట్టకేలకు పునఃప్రారంభమైంది. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) చావా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ, చొరవతో ఈ విద్యాసంవత్సరంలో పాఠశాల మళ్లీ విద్యార్థులతో కళకళలాడనుంది. ఈ వేసవి కాలంలో ఎంఈఓ ఆధ్వర్యంలో గ్రామంలో రెండుసార్లు ఖిబడిబాటఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రభుత్వ పాఠశాలల్లో లభించే విద్యా ప్రమాణాలపై వారికి అవగాహన కల్పించారు. అధికారుల కౌన్సిలింగ్‌తో మనసు మార్చుకున్న స్థానిక తల్లిదండ్రులు, తమ పిల్లలను ఈ ప్రభుత్వ పాఠశాలకే పంపేందుకు అంగీకరించారు. తాత్కాలికంగా ప్రైవేట్ ఇన్‌స్ట్రక్టర్ ఏర్పాటుప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి విద్యా విఘాతం కలగకుండా ఉండేందుకు ఒక ప్రైవేట్ ఉపాధ్యాయురాలిని ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించారు. పాఠశాల పూర్తిస్థాయిలో నడిచేందుకు వీలుగా త్వరలోనే ప్రభుత్వ ఉపాధ్యాయులను కేటాయించేందుకు విద్యాశాఖ ప్రయత్నాలు చేస్తోంది. వందేమాతరం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సహకారం.ఈ మంచి ప్రయత్నానికి ఖివందేమాతరం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ఖి కూడా తమ వంతు మద్దతుగా నిలిచింది. వారి ఆర్థిక సహకారంతో ప్రస్తుత ప్రైవేట్ టీచర్ సేవలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు, పిల్లలకు నమ్మకం కలిగించేందుకు విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా చేస్తున్న ఈ కృషి స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.పిల్లలు మళ్లీ ప్రైవేట్ పాఠశాల వైపు ఆకర్షించకుండా ఉండేందుకు కొద్దిరోజులు ముందుగా ఒక గంట ఉదయం సమయంలో పాఠశాల లో గడిపేలా అలవాటు చేయడం కోసం చేసే ప్రయత్నం అని ఎంఈఓ అన్నారు.

# విద్యుత్ ఘాతంతో రైతుల గేదెలు మృతి

## రైతులకు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం

**వైరా రూరల్, జూన్ 8, (ప్రభాతవార్త)**



వైరా మండల పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది మేత కోసం వెళ్లిన రెండు గేదెలు అనుకోకుండా ట్రాన్స్ఫారం ఎత్తులో ఉండకుండా కిందకు ఉండటంతో విద్యుత్ తీగల తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... వైరా మండలం పుణ్యపురం గ్రామంకు చెందిన వాకదాని రామచంద్రం, వాకదాని వెంకయ్య తమ కున్న గేదెలను సోమవారం రోజున మేత కోసం తోలుకు వెళ్లారు ఆ సమయంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం ఎత్తులో ఉండకుండా తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ఆ ట్రాన్స్ఫారం తీగలు మేతకు వెళ్లిన అటువంటి ఆ రెండు గేదెలకు తగిలి విద్యుత్ సరఫరా అయింది. దీంతో విలవిల లాడిన ఆ రెండు గేదలు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి . గేదెలు మృతి చెందడంతో ఆ ఇద్దరూ రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది రైతులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఆ రైతుకు ఒక్కొక్క గేదె లక్ష రూపాయలు విలువ చేస్తుందని రెండు గేదెలు కలిపి రెండు లక్షల పైచిలుకు ధర చేస్తుందని ఈ మధ్యనే కొనుగోలుచేశారు. ఆ రైతులు వాపోయారు అధికారుల నిరక్ష్యం క్రిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలు ట్రాన్స్ఫర్ కిందకు ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు బాధితులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ కూడా తమను ఆదుకోవాలని సకాలంలో స్పందించలేదని రైతులు తెలిపారు. చనిపోయిన గేదెలే మాకు జీవనాధారం అని రైతులను ఆదుకోవాలని అటు ప్రభుత్వాన్ని, విద్యుత్ శాఖ ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ జిల్లా డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ

**వైరా టౌన్ జూన్ 8 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీల విజేతలకు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాప మురళి కృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీలు అండర్ 13, మొదటి ద్వితీయ బహుమతులు కాంపెల్లి.ఆదర్శ్, మనిగా రీ వి.సుసియా, అండర్ 15 మొదటి ద్వితీయ బహుమతులు మాతంగి.అశ్వంత్, బొంత భరత్ కుమార్, అండర్ 19 మొదటి ద్వితీయ బహుమతులు తోట కాజా.సాయి ధనుష్ లు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నేడు పోటీ ప్రపంచంలో కేవలం విద్య పైనే అందరూ తల్లిదండ్రులు దృష్టిపెడుతున్నారని, విద్యతోపాటు క్రీడలపై కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. ఈ బహుమతుల ప్రధానోచో కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మేమున్నాము సంస్థ సభ్యులు బోనాల వెంకటేశ్వర్లు, కొమ్మిగిరి నాగరాజు, సింగు బద్రి, సాయి కమల్, మన్నె కిరణ్, రంగా కమల్, కురమాల సత్యనారాయణ, దోకుపర్తి మోహనకృష్ణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా షటిల్ గ్రేట్ వన్ ఎంపైర్ మల్లికార్జునరావు, ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్ షేక్ అమ్జద్ పాషా పాల్గొన్నారు.




# వ్యక్తిపై హత్యాయత్నం పలువురిపై కేసు నమోదు

**కొణిజర్ల జూన్ 08 ప్రభాత వార్త :**



వ్యక్తుల మధ్య జరిగిన వివాదాలు కాస్త ముదిరి ఓ వ్యక్తి పై హత్యాయత్న దాడికి దారి తీసిన ఘటన మండల పరిధిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.. స్థానిక ఎస్సై సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం. మండల పరిధిలో గల అమ్మపాలెం గ్రామానికి చెందిన పొట్లపల్లి వెంకన్న అనే వ్యక్తి తనపై అదే గ్రామానికి చెందిన దారగాని వెంకటేశ్వర్లు,సురేష్,లాల్ సైదులు,సీతారాములుతోపాటు మరికొంత మంది మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అంతటితో ఆగకుండా ఇంటి ముందు నిలిపి ఉన్న తన కారుపై కర్రలు రాళ్లతో దాడి చేసి పగలగొట్టారని వెల్లడించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది..

# మద్దులపల్లి లో వైభవంగా భగవన్నామ ప్రచారం

**కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లో అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో భగవన్నామ ప్రచారం అత్యంత వైభవంగా సోమవారం జరిగింది. ఇటీవల ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్స్ అధినేత మొగిలి శ్రీనివాసరెడ్డి అందజేసిన ప్రచార రథంతో తొలుత మద్దులపల్లిలో భవనామ ప్రచారాన్ని ప్రారంభించారు.గ్రామం లోని పలు వీధుల్లో భగవాన్ నామ సంకీర్తన చేశారు.అనంతరం స్థానిక హనుమంతుని దేవా లయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.హనుమాన్ చాలీసా,హరే రామ నామ సంకీర్తనలు చేశారు.ఈ సం దర్భంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన సేవాభావం కలిగి ఉండాలని హైందవ సనాతన ధర్మాన్ని విశిష్టతను ప్రముఖ ప్రవ చనకర్త పోరండ్ల నెహ్రూ వివరించారు. అనంతరం భక్త మండలి అధ్యక్షులు గొట్టు పర్తి శివాజీ చే హనుమాన్ చాలీసా, భజన కార్యక్రమాలు నృత్యాలతో చేశారు.పర్యావ రణ పరిరక్షణ గురించి కడవెండి వేణుగోపాల్ వివరించారు.అనంతరం సర్పంచ్ పి.నాగమణి భక్త మండలి సభ్యులను స త్కరించారు. గొట్టుపర్తి నాగభూషణం, రఘు,సాంబశివరావు,జి.రవి,మనోజ్ కుమార్,గ్రామస్తులు పాల్గొన్నా రు.

# సత్తుపల్లిలో పోడు భూములు వివాదం..

**- అటవీ అధికారుల... గిరిజనులు మధ్య ఘర్షణ...**

**సత్తుపల్లి జూన్ 8 ప్రభాతవార్త :**





సత్తుపల్లి మండలం కాకర్లపల్లి బీట్ పరిధిలోని తామర చెరువు సమీపంలో ఉన్న అటవీ భూమి వద్ద అటవీశాఖ అధికారులకు గిరిజనులకు మధ్య తీవ్ర స్థాయిలో సోమవారంఘర్షణ వాతావరణం ఏర్పడింది. తామర చెరువు సమీపంలోని కంపార్ట్మెంట్ 157 నెంబర్లో దాదాపు పది హెక్టార్ల భూమిలో అటవీ అధికారులు గతంలో ఫ్రెంచ్ కొట్టినారు. తాము పూర్వం నుంచి ఈ భూమిలో సాగు చేస్తున్నామని గుడిపాడు కు చెందిన గిరిజనులు సాగు చేసుకోవటానికి సోమవారం ప్రదేశం వద్దకు వెళ్లగా విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ప్రదేశం వద్దకు వెళ్లి గిరిజనులను ఆడుకున్నారు. గిరిజనులకు అటవీశాఖ సిబ్బందికి మధ్య మాట మాట పెరిగి తీవ్రస్థాయిలో ఘర్షణ వాతావరణం నెలకొని ఆ ప్రాంతం ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో గిరిజనులు ఇద్దరిని జీపులో ఎక్కించుకొని వెళ్తుండగా గిరిజనుల అడ్డు తిరిగి ఇరువురు మధ్యతోపులాట జరగటంతో గిరిజనులకు అటవీశాఖ సిబ్బంది కొందరికి గాయాలయ్యాయి. అక్రమంగా అటవీ భూములు పైకి వచ్చిన కొంతమంది గిరిజనులు పై కేసులు నమోదు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.




# పోడు సాగుదారుల హక్కులను కాలరాస్తున్న అటవీ అధికారులు..

**- పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవి...**

**సత్తుపల్లి జూన్ 8 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండలం కాకర్లపల్లి బీట్ పరిధిలోని గుడిపాడు శివారులో పేద గిరిజనుల వ్యవసాయ పనులకు అటవీ అధికారులుఆటంకపరచడాన్ని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవి సోమవారం ఖండించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే క్రమంలో ఈ భూములన్నింటికీ సర్వే నిర్వహించారన్నారు. ఇందులో 60 ఎకరాలకు పట్టాలు కూడా వచ్చాయని, సాంకేతిక కారణాలతో 25 ఎకరాలకు పట్టాలు రాలేదని పేర్కొన్నారు. పట్టాలు లేవనే నెపంతో అటవీ అధికారులు నిత్యం దాడులు నిర్వహించి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే రణరంగాన్ని తలపించే విధంగాఘర్షణవాతావరణంలో సృష్టించటం చట్ట వ్యతిరేకం అన్నారు. పెద్ద సంఖ్యలో అటవీ అధికారులు పోలీసాగుదారులపై దాడి చేయడం, ఇరువర్గాలకు గాయాలయ్యే విధంగా అటవీ అధికారులు వ్యవహరించడం దారుణమన్నారు. అదుపులోకి తీసుకున్న పేద గిరిజనులను విడుదల చేయాలని కోరారు. ఆనాడు సాగు చేసుకునే ప్రతి గిరిజనుడికిపట్టాఇచ్చారన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు బిట్లుగా సర్వే చేసిన భూములకు సాంకేతిక కారణాలతో పట్టాలు రాకపోవడం అధికారుల తప్పిదమేనన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా గుడిపాడు గిరిజనులపై అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత రెండు దశాబ్దాలకు ముందు నుంచే గుడిపాడు గిరిజనలు ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని రవి తెలిపారు. పోడుభూములలో ఫారెస్ట అధికారులు దౌర్జన్యంగా కందకాలు తవ్వడాన్ని అడ్డుకున్న గిరిజన మహిళలపై దాడి చేయడాన్ని పౌర హక్కుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. నిత్యం పేద గిరిజనులపై కేసులు మోపుతూ వారిని మానసికంగా ,ఆర్థికంగా వేధించడం తగదని రవి అన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఐక్య రైతు సంఘం ధర్నా

**- కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్**

**పాల్వంచ, జూన్ 8, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలను ఉచితంగా అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముద్దా భిక్షం మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.రైతులు ఆరు కాలాలు శ్రమించి పండించిన పంటలను సకాలంలో మద్దతు ధరకు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు,రుణాలు వంటి సౌకర్యాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యం వహిస్తున్నాయని ఆరోపించారు. రైతులకు నాణ్యమైన ఉచిత విత్తనాలు అందించడంతో పాటు కల్తీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని కోరారు.కల్తీ విత్తనాల కారణంగా దిగుబడులు తగ్గి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల పాత రుణాలను మాఫీ చేసి, ఖరీఫ్ సాగు కోసం కొత్త రుణాలు మంజూరు చేయాలని,వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో అమలవుతున్న ఆన్‌లైన్ యాప్‌ను రద్దు చేసి,రైతులకు అవసరమైన మేర ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర ఎంకన్న,కంగాల కల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, జిల్లా నాయకులు ఈసం శంకర్,గొగ్గల వెంకటేశ్వర్లు,శ్రీరాం కోటయ్య, బైరు వెంకన్న,జూకంటి గాంధీ,సింగన్న,కంగాల కన్నయ్య, బుచ్చిరాజు,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నాయని రాజు,జిల్లా నాయకులు గోదనపల్లి ప్రభాకర్, జాటోతు కృష్ణరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10న జరగబోయే ఖమ్మం కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

**ఖమ్మం, రఘునాథపాలెం మండలం, ప్రభాతవార్త :**



జూన్ 08,కేంద్ర ప్రభుత్వం రోజురోజుకి పెంచుతూ పేద ప్రజలపై భారాలు మోపుతూ పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని,ర్నాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను,హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ....సీపీఐ రాష్ట్ర వ్యాప్త కలెక్టరేట్ల ముట్టడిలలో భాగంగా జూన్ 10న ఉదయం 10:00 గంటలకు సీపీఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో వేలాదిమందితో జరిగే ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు తరలిరావాలని శనివారం గిరిప్రసాద్ భవన్ లో జరిగిన సీపీఐ జిల్లా కార్యదర్శి దండి.సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం. హేమంతరావు పాల్గొంటున్నారని, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చింతల రమేష్ పేర్కొన్నారు...

# 34వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**పాల్వంచ,జూన్ 8, ప్రభాతవార్త:**



రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం పాల్వంచ పట్టణంలోని 34వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్షి ్మ లక్ష ్మణ్ నాయక్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో బంజారా కాలనీ యువ నాయకుడు ప్రవీణ్,మణి (రాము భార్య)తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయలక్షి ్మ లక్ష ్మణ్ నాయక్ మాట్లాడుతూ,మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రజల తీర్పుతో గెలుపొందిన ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అభివృద్ధి,ప్రజాసేవేనని ఆమె అన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకొని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రాందాస్ నాయక్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన 34వ డివిజన్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు, మహిళలు ఐక్యంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఆర్టి నగర్ బాధితులు..

**రుద్రంపూర్ జూన్ 8 ప్రభాతవార్త:**

సోమవారం మండలంలోని రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ లో రుద్రంపూర్ సిపిఐ సెక్రటరీ తోటరాజు, రుద్రంపూర్ ఉపసర్పంచ్, సలిగంటి శ్రీనివాస్, గనిగళ్ళ వీరస్వామి ఆధ్వర్యంలోఎస్ఆర్టి ఏరియా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి తమకు ఇందిరమ్మ ఇవ్వాలని కోరారు. సింగరేణి నుండి సిఎస్ఆర్ ఫండ్ గాని ఎలాంటి సహాయం ఇప్పటివరకు అందనందున నివాసము ఉండుటకు ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ... మీరందరూ కూడా హరూలే మీకు మొదటి విడత లోనే ఇందిరమ్మ ఇండ్లు రావాలి కానీ కొంత లోపం వల్ల ఆలస్యమైందని తెలియజేస్తూ వెంటనే సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కు ఫోన్ ద్వారా మాట్లాడి ఎవరికైతే ఇందిరమ్మ ఇండ్లు రాలేదో వారికి కనీసం సి ఎస్ ఆర్ ఫండ్ కిందనైనా సహాయము అందజేయాలని ఈ విషయమై నేను కలెక్టర్ తో మాట్లాడుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ టి ఏరియా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య, బుడిబుడి రవి, ధరావత్ నాగమణి, వార్డ్ మెంబర్ పూదరి గట్టు, గుంజపడిగా రాంచందర్ జోసఫ్ హరీష్ కరుణ కంచర్ల దుర్గాప్రసాద్ బొజ్జం సంపత్ సమ్మక్క సుశీల గడీల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలు యువకులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:**
క్రీడా పోటీలు యువకులలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం నాచేపల్లి గ్రామం నందు చైతన్య ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న క్రీడా మైదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నాచేపల్లి గ్రామంలో ఆటస్థలం ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుతో పాటు ఆటల పైన దృష్టి సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, నాచేపల్లి గ్రామ సర్పంచ్ భూక్య మోనిక, ఉప సర్పంచ్ ముండ్ర నాగప్రసాద్, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, నంబూరి రామారావు, నల్లాని మల్లికార్జున్, మామిడి వెంకన్న, ధీరావత్ రాధాకృష్ణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ప్రారంభం రోజునే పుస్తకాలు అందజేత

**నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:**
పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలో పని చేసేందుకు చేపట్టనున్న టీచర్లు, ఆయాల నియామకాలు పారదర్శకంగా చేపట్టనున్నట్లు జిల్లా విద్యాశాఖ సీఎంఓ బాజోజు ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల జరిగింది. ఈ సమావేశంలో సీఎంవో బాజోజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో ప్రీ ప్రైమరీ 30 పాఠశాలలు ఉండగా నూతనంగా మంజూరైన 114 పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలు మంజూరు చేసినట్లు చెప్పారు. వాటిలో పని చేసేందుకు ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఆయా మండల ( తహశీల్దార్, ఎంపీడీఓ, యంఈవో) త్రిమేన్ కమిటీ అధికారులు ఎంపిక చేస్తారని అన్నారు. ఎలాంటి పైరవీలకు తావులేదన్నారు. కేవలం అర్హత ప్రధానంగానే ఎంపిక జరుగుతుందని చెప్పారు. బడులు ప్రారంభం రోజునే వారు విధులలో చేరుతారన్నారు. జిల్లాకు దాదాపు 4.50 లక్షల పుస్తకాలు అవసరం కాగా ఇప్పటి వరకు 4.5 లక్షల పుస్తకాలు పాఠశాలలకు చేరినట్లు తెలిపారు. అదే విధంగా నోట్ పుస్తకాలు 4.60 లక్షల వరకు పాఠశాలలో అందించినట్లు తెలిపారు. బడి




ప్రారంభం రోజున విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఉండేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ నెల 19 వరకు జరగనున్న బడి బాటలో విద్యార్థుల నమోదు ను పెంచాలని సూచించారు. పాఠశాలలో సమస్యలను తెలుసుకునేందుకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1175 పాఠశాలలో సమస్యలను తెలుసుకుని పదో తేదిన ఆయా అధికారులు నివేదిక లను రిపోర్టు చేయాలని చెప్పారు. ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**నేలకొండపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:**
అజయ్ తండా గ్రామంకు చెందిన బాణోత్ గోపి (24) అనే యువకుడు తన ఇంట్లో అదివారం అర్ధరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇంట్లో ఉరేసుకున్న యువకుడుకు స్థానికులు సీపీఆర్ చేశారు. కానీ ఫలితం కనిపించకపోవటంతో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. గ్రామానికి చెందిన ఒ వివాహితతో వివాహేతర సంబంధం నేపథ్యంలో సదరు మహిళ వేధింపులు కారణంగా ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మృతుడు తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు.

## విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డివిద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుందిమండల కేంద్రంలో ఈఆర్వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులే**

**కూసుమంచి, జూన్8 (ప్రభాతవార్త )**





: ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నూతనంగా నిర్మించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ లక్ష్యం

**నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదలరాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకూసుమంచి మండలం రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

**కూసుమంచి, జూన్ 8 (ప్రభాతవార్త )**
: ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన



గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్ల పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు , లబ్దిదారులు, పాల్గొన్నారు

## మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలి.

**బీఎల్ఓ లకు సూచనలు చేసిన తహసీల్దార్ డి సైదులు**

**కూసుమంచి, జూన్ 8 (ప్రభాతవార్త ) :**
వాటర్ లిస్టు మ్యాపింగ్ విషయంలో బిఎల్వోలు త్రుతగతిన పూర్తి చేసి నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్ డి సైదులు బిఎల్ఓ లకు సూచించారు సోమవారం కూసుమంచి మండలంలోని నాయకున్ గూడెం జీలచెరువు, ఎర్రగడ్డ తండా, తదితర గ్రామాలలో జరుగుతున్న మ్యాపింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. బిఎల్వోలు సంబంధిత గ్రామాలలోని డీలర్లను, ఇతర ప్రభుత్వ సిబ్బందిని సమన్వయం చేసుకొని మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. గతంలో రాంగ్ మ్యాపు చేసిన వాటిని వెంటనే అనుమతి చేసుకొని సరైన పద్ధతిలో ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ తెలిపారు. ఏ గ్రామంలో కూడా ఓటర్ రాంగ్ మ్యాపింగ్ లో ఉండొద్దని ఆయన తెలిపారు ప్రతి ఓటరు సరైన పద్ధతిలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని బిఎల్వోలు అందుకు తగినట్లుగా సమయం కేటాయించి కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పట్ల జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక శ్రద్ధ చూపిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు ఆర్ఐ గుర్రం జ్యోతి, రెవెన్యూ సిబ్బంది జిపిఓలు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నక్ష పైలట్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలి





### వీసీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

### పనులు పురోగతిలో ఉన్నాయి : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 8 ప్రభాతవార్త**

భూముల రీసర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు (నక్ష) కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్రంలో వివాదాలు లేని పారదర్శక భూపరిపాలన వ్యవస్థను తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ సర్వే కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... నక్ష పైలట్ ప్రాజెక్టులకు ఎంపికైన జిల్లాల్లో సర్వే మరియు రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో రోవర్ పరికరాల ద్వారా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులకు ఖచ్చితమైన సర్వే చేపట్టి, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నక్ష పైలట్ ప్రాజెక్ట కింద జిల్లాలోని మణుగూరు మున్సిపాలిటీ ఎంపికైందని తెలిపారు. ప్రాజెక్టు అమలులో భాగంగా సర్వే మరియు రెవెన్యూ శాఖల ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మున్సిపల్ శాఖ ద్వారా ఆర్ఓఆర్ నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 15 రెవెన్యూ వార్డులు ఉండగా, వాటిని 97 బ్లాకులుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 7,524 ఆస్తులను గుర్తించడం జరిగిందని, వాటిలో 5064 ఆస్తుల సర్వే పూర్తయిందని చెప్పారు. అలాగే 2,074 ఆస్తులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. నక్ష ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు పారదర్శకమైన భూ రికార్డులను అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పనిచేస్తున్నాయి అని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడి సర్వే శ్రీనివాస్, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్

### పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు: ఎస్పీ



**కొత్తగూడెం, జూన్ 8 ప్రభాతవార్త**

జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ) 2026 ప్రవేశ పునఃపరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి పరీక్షా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూన్ 21వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)2026 పునఃపరీక్షకు జిల్లాలో మొత్తం 1,128 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సింగరేణి ఉమెన్స్ కళాశాలలో 360 మంది, టీజీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల మరియు కళాశాల, పాల్వంచలో 288 మంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో 240 మంది, శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కొత్తగూడెంలో 240 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వివరించారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీలు వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డుపై తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాలెట్లు, బెల్టులు, చైన్లు, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, ఉంగరాలు తదితర ఆభరణాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. నీట్ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైనదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... నీట్ (యూజీ)2026 పునఃపరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా నుంచి జవాబు పత్రాల భద్రత వరకు అన్ని దశల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపడతామని చెప్పారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు . సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డి సెక్షన్ సూపరిటెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్లు పుల్లారావు, దారా ప్రసాద్,పరీక్షా కేంద్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు జాగిలాలతో తనిఖీలు

### గంజాయిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**టేకులపల్లి, ప్రభాతవార్త**

మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు జాగిలాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు సూచనల మేరకు గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్‌ను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి మండలంలోని పాత గంజాయి నేరస్తుల ఇళ్లల్లో, నిర్మాణుష్య ప్రదేశాలలో టేకులపల్లి ఎస్ ఐ ఆలకుంట రాజేందర్ జాగిలం తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థలకు గంజాయిపై అవగాహన కల్పించే కార్యక్రమంలో టేకులపల్లి ఎస్ ఐ రాజేందర్ మాట్లాడుతూ యువత గంజాయి మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దు అని.. వాటికి ఆకర్షితులు అయి ఆరోగ్యాలను, జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియచేయాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి విషయం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి వంటి మాదకద్రవ్యాలను త్రాగిన కలిగి ఉన్న చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ తనిఖీలలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన కొత్తగూడెం డీఎస్పీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 8:**



జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను కొత్తగూడెం పోలీస్ డివిజనల్ ఆఫీసర్ (డీఎస్పీ) ఆదినారాయణ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతోపాటు, నిర్వహణా రికార్డులను తనిఖీ చేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల నమోదు వంటి పలు అంశాలపై సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ,సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు సమస్యలతో వచ్చే వారికి చట్టపరంగా తగు న్యాయం చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.